నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం

29 జూన్ 2025 పేజీలు : 08






## ఏఎస్ పేట పీహెచ్‌సీలో ఆత్మహత్యాయత్నం

అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :

మండల కేంద్రమైన ఏఎస్పేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎఫ్ఎన్ఓగా పని చేస్తున్న తోడేటి దొరసానమ్మ అనే మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. సంఘటనకు చెందిన వివరాలు ఎఫ్ఎన్ఓ సెల్ఫీ వీడియో ద్వారా తెలియజేసింది. ఏఎస్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న స్టాఫ్ నర్స్, ఆమె భర్త గత కొంతకాలంగా తనను అన్ని విధాలుగా మానసికంగా వేధిస్తున్నారని

>> 3లో..

## ఇంటింటికెళ్లి.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించండి

"ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి"





- కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు
- గత ఐదేళ్లలో బుచ్చి పట్టణం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు
- దశల వారీగా బుచ్చి పట్టణాన్ని అభివృద్ధి చేస్తా
- సూపర్ సిక్స్‌లో ప్రతి హామీ అమలు చేస్తాం

బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :

సంక్షేమం అభివృద్ధి నినాదాలతో కూటమి ప్రభుత్వం ముందుకు పోతుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ పరిధిలోని 2వ వార్డులో ఆమె పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 11 మంది మెప్మా ఆర్‌పీలకు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ట్యాబ్స్ అందజేశారు. అనంతరం ఇంటింటికెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజాభిప్రాయం తెలుసుకున్నారు. తాగునీరు, డ్రైన్లు, రోడ్ల లాంటి స్థానిక సమస్యలు తక్షణమే పరిష్కరించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. చెత్తా చెదారాలు డ్రైనేజ్ కాలువలలో వేయడం ద్వారా మురుగునీటి ప్రవాహానికి

మిగతా 2

## పెద్దిరెడ్డిని కలిసిన మొయిళ్ల గౌరి



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో–ఆర్డినేటర్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని శనివారం తిరుపతిలోని ఆయన నివాసంలో రాష్ట్ర వైసీపీ మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు మొయిళ్ల గౌరిరెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షురాలు బొర్ర మాధవిరెడ్డి తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు రాష్ట్ర వైసీపీ జోనల్ మహిళా విభాగం అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. పార్టీని మరింత పటిష్టం చేయటానికి మొయిళ్ల గౌరిరెడ్డికి పలు సూచనలు చేసి, సలహాలు ఇచ్చిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మొయిళ్ల గౌరి రెడ్డిని అభినందించారు. అదేవిధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన రీకాలింగ్ బాబు మేనిఫెస్టో పేరుతో ఇంటింటికి వెళ్లి చంద్రబాబు మేనిఫెస్టోలో పథకాలు అందాయా.. అని ప్రజలను అడిగే కార్యక్రమంలో మహిళా విభాగం కీలకంగా వ్యవహరించాలని మొయిళ్ల గౌరికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైనా ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయకుండా, అన్ని చేసేశామంటూ.. సీఎం చంద్రబాబు నమ్మించి మోసం చేయడంలో నెంబర్ వన్ ముఖ్యమంత్రిగా ఉన్నారని, ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని మాజీ మంత్రి పెద్దిరెడ్డి జోనల్ మహిళా విభాగం అధ్యక్షురాలు మొయిళ్ళ గౌరీకి సూచించారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు

-మిగతా 2లో

## వక్ఫ్ ఆస్తులను కాపాడుకుంటూ.. వాటి ఆదాయాన్ని అర్జించాలి

### రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

వక్ఫ్ ఆస్తులను కాపాడుకోవడం ఎంత ముఖ్యమో.. ఆయా ఆస్తుల నుండి ఆదాయాన్ని ఆర్జించటం అంతే ముఖ్యమని రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ సమావేశం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో నిర్వహించారు. సాధారణంగా బోర్డు సమావేశాలు విజయవాడ కేంద్రంగా నిర్వహిస్తుండగా.. మొదటిసారిగా రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో నిర్వహించాలనే నిర్ణయంలో భాగంగా మొదటిసారిగా నెల్లూరులో నిర్వహించారు. ఈ సమావేశంలో బోర్డ్ సభ్యులైన శాసన మండలి సభ్యులు రూహుల్లా, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, ఖాజా, అక్రం, ముకర్రం, ఇస్మాయిల్ బేగ్, ఆఫియా, బేపారీ జాకీర్ అహమద్, దావూద్ బాషా బఖావి పాల్గొన్నారు.

# టీడీపీ మండల అధ్యక్షుడిగా మాలేపాటి నాగేశ్వరరావు

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షునిగా మాలేపాటి నాగేశ్వరరావును కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి శనివారం నియమించారు. ఈ సందర్భంగా బోగోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు, బీజేపీ నాయకులు, జనసేన కూటమి నాయకులు మాలేపాటి నాగేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తన మీద నమ్మకంతో బోగోలు మండల అధ్యక్ష పదవిని ఇచ్చినందుకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, కూటమి నాయకులతో కలిసి పార్టీ బలోపేతానికి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామాల్లో పెండింగ్లో ఉన్న పలు సమస్యలను తీర్చేందుకు తనవంతు కృషి



చేస్తానన్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శిగా ఎన్నికైన లేళ్లపల్లి సుధీర్ బాబు మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, ఈ పదవినిచ్చిన ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, నూకసాని శ్రీనివాసులు, అధ్యక్షులు శ్రీనివాసులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైల్వే విశ్రాంతి ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

# న్యాయమూర్తులకు శిక్షణ తరగతులు

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలోని వివిధ కోర్టుల న్యాయమూర్తులకు శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, నెల్లూరు జిల్లా పోర్టు పోలియో జడ్జి శ్రీనివాస్ రెడ్డి శనివారం ప్రారంభించారు. జిల్లా కోర్టు హాల్లో జరిగిన న్యాయమూర్తుల వర్క్ షాప్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆనంద్, మున్సిపల్ కమిషనర్ నందన్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. న్యాయమూర్తులు సీతారామమూర్తి, శ్యామ్ సుందర్ రావ్, జిల్లా జడ్జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన న్యాయమూర్తులు వర్క్‌షాప్‌కు జిల్లాలోని వివిధ కోర్టుల న్యాయమూర్తులు హాజరయ్యారు. ప్రారంభ కార్యక్రమంలో కెనరా బ్యాంక్, ప్రగతి గ్రామీణ బ్యాంక్ సౌజన్యములతో వికలాంగులకు మూడు చక్రాల వాహనాలను పంపిణీ చేశారు.



## హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన జ్యుడీషియల్ ఉద్యోగ సంఘు నాయకులు

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** జిల్లా జడ్జి శ్రీనివాస్ అనుమతితో జిల్లా న్యాయశాఖ ఉద్యోగ సంఘ నాయకులు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాస్ రెడ్డిని శనివారం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో కలిశారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను హై కోర్ట్ న్యాయమూర్తి దృష్టికి సంఘం నాయకులు తీసుకొచ్చారు. హైకోర్టు జడ్జిని కలిసిన వారిలో జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘ జనరల్ కార్యదర్శి పివి నారాయణరెడ్డి, అధ్యక్షులు సురేష్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శివకుమార్, కోశాధికారి సునీల్ కుమార్ సునీల్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# వక్ఫ్ ఆస్తులను కాపాడుకుంటూ.. వాటి ఆదాయాన్ని అర్జించాలి

(మొదటి పేజీ తరువాయి)

సమావేశ వివరాలను బోర్డు చైర్మన్ మీడియాకు వివరిస్తూ.. వక్ఫ్‌బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకుంటూనే, వాటి ద్వారా ఆదాయం పొందేందుకు మార్గాలు అన్వేషిస్తున్నామన్నారు. ముఖ్యంగా రాష్ట్రస్థాయిలో రెంట్ రివ్యూ కమిటీని ఏర్పాటు చేసి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో బోర్డు ప్రత్యక్ష నిర్వహణలో ఉన్న 1300 షాపుల అద్దెలను పరిశీలిస్తామన్నారు. ఇరువైపులా ఎవరికి ఇబ్బంది లేకుండా ఉభయకుశ లోపరిగా ఆయా షాపుల వారితో మాట్లాడి ఆదాయాన్ని పెంచేందుకు, తద్వారా పేద ముస్లింల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో వక్ఫ్‌బోర్డు సమావేశాలు జరపడం ద్వారా ఆయా జిల్లాల్లో ఉన్న సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని భావించి నిర్ణయించామన్నారు. గత ప్రభుత్వంలో వక్ఫ్‌బోర్డు ద్వారా అభివృద్ధి పనులు చేయకపోవడమే కాకుండా కేంద్రం మంజూరు చేసిన 386 కోట్ల నిధులకు యుటిలైజేషన్ సర్టిఫికేట్ పంపకపోవడంతో కేంద్రం కొత్తగా నిధులు మంజూరు చేయడం లేదన్నారు. మైనారిటీల అభివృద్ధికి అడ్డంకిగా మారిన ఈ విషయంలో ముఖ్యమంత్రి స్థాయిలో మాట్లాడి త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అలాగే వక్ఫ్ భూములను అమ్మిన ముతవల్లీలు (ధర్మకర్తలు)పై విచారించి క్రిమినల్ కేసులు పెడతామన్నారు. అదేవిధంగా గుంటూరు జిల్లా మల్లయపాలెంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేసేందుకు ఏపీఐఐసీ నుండి దరఖాస్తు వచ్చిందని, టైటిల్, ఓనర్ షిప్పు మారకుండా లాంగ్‌టర్ములో లీజుకు ఇచ్చేందుకు నిర్ణయించామన్నారు. నెల్లూరు బారాషహీద్ దర్గా అభివృద్ధికి వక్ఫ్‌బోర్డ్ తరఫున 1.5 కోట్ల రూపాయలు కేటాయించామని, అలాగే కసుమూరు, ఏఎస్ పేట దర్గాలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేయబోతున్నామని తెలిపారు. వక్ఫ్‌బోర్డు డైరెక్టర్, ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ.. వక్ఫ్ ఆస్తులను పరిరక్షించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. వాటి ద్వారా ఆదాయాన్ని ఆర్జించి పేద ముస్లింల ఉన్నత చదువులకు, పెళ్లిళ్లకు ఉపయోగిస్తామన్నారు. వక్ఫ్‌బోర్డు సమావేశాలు గతంలో సరిగా నిర్వహించలేదని, ముస్లిం మైనారిటీ వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి సైతం ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. నిరుపేద ముస్లింలకు భరోసా కల్పించే విధంగా పీ4 కార్యక్రమాన్ని అమలు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. సమావేశంలో వక్ఫ్‌బోర్డు సీఈవో షేక్ మహమ్మద్ ఆలీ, అధికారులు అబ్దుల్ ఖాదిర్ తదితరులు పాల్గొన్నారు.



## పెద్దిరెడ్డిని కలిసిన మొయిళ్ల గౌరి

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్నా పట్టించుకోకుండా, రాష్ట్రంలో మహిళలకు రక్షణను పట్టించుకోకుండా కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిదని, రాష్ట్రంలో ఎక్కడైనా మహిళలకు అన్యాయం జరిగిన వైసీపీ మహిళా విభాగం వారికి అండగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన మహిళ నాయకులకు సూచించారు. ప్రతి ఒక్కరూ ఈ 'క్యూఆర్' కోడ్ స్కాన్ చేసి చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తుకు తెస్తూ ప్రజా సమస్యలపై వారి పక్షాన గళం వినిపించేలా మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయిల్లో మహిళలు సమన్వయంతో కృషిచేయాలని సూచించారు.

## ఏఎస్ పేట పీహెచ్సీలో.. ఎఫ్ఎన్ఓ ఆత్మహత్యాయత్నం

(మొదటి పేజీ తరువాయి)



సెల్ఫీ వీడియో ద్వారా తెలియజేసింది. గతంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ, ఐదు మంది జిల్లా అధికారులతో పీహెచ్సీలో రెండు దఫాలుగా విచారణలు చేపట్టారని, అయితే సిబ్బంది రాసిచ్చిన వివరాలు సైతం స్టాఫ్ నర్స్‌కు తెలుస్తుండడంతో మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ.. స్థానిక పీహెచ్సీలో మాత్రలు మింగి ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు సెల్ఫీ వీడియో ద్వారా తెలిపింది. కావున జిల్లా అధికారులు స్పందించి తనకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఎఫ్ఎన్ఓ కోరారు. మాత్రలు మింగిన వెంటనే అక్కడ ఉన్న సిబ్బంది విషయం తెలుసుకుని 108 వాహనం ద్వారా ఆత్మకూరు వైద్యశాలకు హుటాహుటిన తరలించారు. ఈ విషయమై డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ.. ప్రతి ఒక్క చిన్న విషయానికి స్పందనకు వెళ్తుంటారని, దాంతో తీవ్ర అసౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఈ మేరకు ఏఎస్ పేట ఎస్ఐ సైదులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఎఫ్ఎన్ఓ దొరసానమ్మ నుంచి వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఇంటింటికెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించండి




(మొదటి పేజీ తరువాయి)

ఆటంకం ఏర్పడి దోమల వ్యాప్తికి దోహదం చేస్తాయన్నారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రజలకు సూచించారు. కొత్తగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ బూత్ లెవల్, వార్డు కమిటీ కార్యవర్గాలకు ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోని బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో 3 కోట్లతో రోడ్లు, డ్రైన్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా ప్రతి వార్డులో పర్యటించి ప్రజా సమస్యలు పరిష్కరిస్తానన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా వున్నారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అన్నారు. ప్రభుత్వం దశల వారీగా సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే మత్స్యకార భరోసా, తల్లికివందనం, ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు పంపిణి చేపట్టిన ప్రభుత్వం రానున్న ఆగస్టు 15 న మహిళలకు ఉచిత బస్సు అనంతరం అన్నదాత సుఖీభవ హామీలను అమలు చేయనున్నట్లు ఆమె ప్రకటించారు. కార్యకర్తలు ఇంటింటికెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన ప్రజాహిత కార్యక్రమాలు ప్రజలకు వివరించాలని ఆమె నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం పట్టణ మున్సిపల్ కమీషనర్ డి.బాలకృష్ణ, ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, స్థానిక కౌన్సిలర్ కళ్యాణ్, వైస్ ఛైర్మెన్ యరటపల్లి శివకుమార్ రెడ్డి, కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి, బుచ్చి మండల టిడిపి అర్బన్, రూరల్ మండల అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, బెజవాడ జగదీష్, తెలుగుదేశం నాయకులు ఎంవి శేషయ్య, రామానాయుడు, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్‌లో దుర్గామాత ఆలయం కూల్చివేత దురదృష్టకరం

- బంగ్లాదేశీయులు ఇక్కడ స్వేచ్ఛగా బ్రతుకుతుంటే..
- బంగ్లాలో హిందువులు భయంగా బ్రతుకుతున్నారు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** సెక్యులరిస్టు మేధావులు హిందువుల రక్షణకు నోరు విప్పలనీ బీజేపీ నేత మిడతల రమేష్ డిమాండ్ చేశారు. డాకలో దుర్గామాత ఆలయాన్ని కూల్చివేయాలని హిందువులను బంగ్లా ఇస్లామిక్ తీవ్రవాదులు బెదిరించిన 40 గంటల లోపే బంగ్లా సర్కార్ ఆలయాన్ని కూల్చివేసింది. రేకులతో నిర్మించుకున్న మందిరంలో అర్థ శతాబ్దపు కాలంగా దుర్గామాతను పూజించుకుంటున్నారు. అక్కడ మైనారిటీలుగా ఉన్న హిందువులు వార్షిక బ్రహ్మోత్సవం నిర్వహించే ఏర్పాట్లు చేసుకుంటుండగా తీవ్రవాదులు డిమాండ్ చేశారని బంగ్లా సర్కార్ విగ్రహాలతో పాటు ఆలయాన్ని ధ్వంసం చేసింది. 50 సంవత్సరాల తర్వాత ఆలయానికి అనుమతి లేదనీ కూల్చివేసామని బంగ్లాసర్కార్ పేర్కొంటుంది. హిందూ స్త్రీలు అసభ్యకరమైన అవమానకరమైన సంఘటనలు బంగ్లాలో నిత్యం ఎదుర్కొంటున్నారు. బంగ్లాలో మైనారిటీలుగా ఉండే హిందువులకు రక్షణ లేదు. మన దేశంలో అక్రమంగా ప్రవేశించి ఇక్కడ హిందువులను శాసించే విధంగా భారతదేశంలో కలిసిఉన్నారు. దేశంలో కొన్ని రాష్ట్రాలలో ఓటు బ్యాంకుగా మారి రాజకీయాలు శాసిస్తున్నారు. సెక్యూరలిస్టులు రూపంలో ప్రధాని మోడీని రోజు నిందించే ప్రపంచ మేధావులు నోరు విప్పాలని బిజెపి నేత రమేష్ విజ్ఞప్తి చేశారు.

# రోటరీ క్లబ్ అనేది స్వచ్ఛంద సేవా సంస్థ



- ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం
- డీజీఎన్ పి.కేశవరెడ్డి, రెడ్ క్రాస్ చైర్మన్ వాకాటి వెల్లడి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రోటరీ క్లబ్ అనేది స్వచ్ఛంద సేవా సంస్థని పేద ప్రజలకు సేవ చేయడమే ముఖ్య లక్షమని డిస్టిక్ గవర్నర్ నామిని పి.కేశవరెడ్డి, రెడ్‌క్రాస్ చైర్మన్ వాకాటి విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం నెల్లూరు జిల్లా రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ పదవీ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ముందుగా ప్రస్తుత అధ్యక్షుడు నరేష్ చంద్రారెడ్డి, సెక్రటరీ పి.అఖిలేష్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ ఏడాదిలో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా శ్వేతా రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి చేతుల మీదగా నెల్లూరులోని వివిధ పాఠశాలలోని ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. అలాగే నగదు బహుమతులను రోటరీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మధుసూదన్ రావు అందజేశారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బెస్ట్ ఆర్టీసీ డ్రైవర్‌గా వై.కృష్ణయ్యకు పురస్కార బహుమతిని అందజేశారు.

**నూతన కార్యవర్గం ఎన్నిక :** నెల్లూరు జిల్లా రోటరీ క్లబ్ 2025-26 సంవత్సరానికి రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా తాటిపర్తి ఉదయ భాస్కరరావు, కార్యదర్శిగా కొండపల్లి రవీంద్రనాథ్ ఎంపికయ్యారు. వారితోపాటు మిగతా సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ సింహపురి, కోస్టల్ జోన్ క్లబ్ సభ్యులు, రాఘవేంద్ర శెట్టి, శరత్ కుమార్ రెడ్డి, విశ్వేశ్వర రావు, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## న్యూస్ ఛానెల్ కార్యాలయంపై దాడి దుర్మార్గమైన చర్య

- బీజేపీ జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ కుమార్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** మహా న్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై బీఆర్ఎస్ గుండాలు హైదరాబాద్‌లో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ప్రజాస్వామ్యంలో ఇలాంటి హింసాత్మక చర్యలకు ఎక్కడా స్థానం ఉండదని' అన్నారు. 'మీడియా చూపించే వార్తలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని పరిష్కరించడానికి కోర్టులు చట్టాలు ఉన్నాయి,' అని ఆయన చెప్పారు. 'ఆ నియమాలను పక్కన పెట్టి హింసను ఆశ్రయించడం అసహ్యకరం, న్యాయవిరుద్ధం.' మహా న్యూస్ ఛానెల్‌పై జరిగిన దాడిని అన్ని ప్రజాస్వామిక శక్తులు ఖండించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఇది మీడియా స్వేచ్ఛపై, ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దాడిగా ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకుని, దోషులను చట్టపరంగా శిక్షించాలన్నారు. 'దోషులను గుర్తించి, వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాం," అని చిలక ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.

## ధర్నాకు రావాలంటూ.. ఆటో జాత

- ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు నక్కా రాధయ్య



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ధర్నాకు రావాలంటూ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం శనివారం మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఆటో జాత కార్యక్రమాన్ని చేపట్టింది. ఈనెల 30వ తేదీన నెల్లూరు జిల్లా కేంద్రంగా ధర్నా చెప్పినట్లు ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నక్కారాధయ్య అన్నారు. ప్రధాన డిమాండ్లపై ఈ కార్యక్రమాన్ని చేస్తున్నట్లు తెలియజేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు 200రోజులు పని దినాలు ఇస్తూ రోజు వారి కూలి 600 ఇవ్వాల అన్నారు. కూలీల బకాయిల వెంటనే విడుదల చేయడం, పని ప్రదేశాల్లో అన్ని మౌలిక సదుపాయాలు చట్టం ప్రకారం కల్పించడం, కూలీలకు ఇస్తున్న కూలి డబ్బులతో పాటు చట్టం ప్రకారం సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని, పట్టణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేస్తూ పనులు కల్పించాలని, జిపిఎస్ విధానం రద్దు చేయడం, గ్రామాల్లో ఉపాధి హామీ పనులు, ఉపాధి హామీ సిబ్బంది పట్ల అధికార పార్టీ నాయకుల పెత్తనాన్ని తగ్గించడం లాంటి డిమాండ్లపై ధర్నా చేస్తున్నట్లు జిల్లా ఉపాధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఏడుకొండలు, కమిటీ సభ్యులు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గంలోని వింజమూరు మండలంలో ఈనెల 30వ తేదీ అనగా సోమవారం నిర్వహించనున్న జాబ్ మేళా-2025ను నిరుద్యోగ యువత సద్వియోగం చేసుకోవాలని మండల కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమ వేదికను నేతాజీ డిగ్రీ కళాశాల ఆవరణలోనికి మార్చటం జరిగింది. కావున జాబ్ మేళాకు దరఖాస్తు చేసుకునే ఆసక్తిగల నిరుద్యోగ యువతీ యువకులు కరపత్రంలోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లేదా లింక్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకుని ఆ ఫారాన్ని డౌన్లోడ్ చేసుకుని జాబ్ మేళాకు ఉదయగిరి మండలం యువతి యువకులు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## టీడీపీ వీరాభిమానులు మృతి..

- ఎమ్మెల్యే సోమిరెడ్డి నివాళి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని బిరదవోలు, చెర్లోపల్లి గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ వీరాభిమానులు మన్నూరు కృష్ణంనాయుడు, అన్నంగి రమణయ్యలు శనివారం మరణించారు. వీరిద్దరి మరణ వార్త తెలియడంతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి భౌతిక కాయాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ అంటే ఎనలేని అభిమానం చూపించే ఇద్దరూ ఒకే రోజు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. వీరిద్దరి ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెన్నపూస శ్రీనివాసులు రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు వెన్నపూస రాజశేఖర్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సమస్యలు పరిష్కరిస్తా

- హైకోర్ట్ జస్టిస్ శ్రీనివాసరెడ్డి




**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాకు చెందిన న్యాయవాదుల సమస్యలపై అధ్యయనం చేసి వాటిని వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని రాష్ట్ర హైకోర్టు జస్టిస్ నెల్లూరు పోర్ట్ ఫోలియో జడ్జి కే.శ్రీనివాసరెడ్డి న్యాయవాదులకు హామీ ఇచ్చారని న్యాయవాదులు పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నందు, జస్టిస్ శ్రీనివాసులు రెడ్డి నెల్లూరుకు విచేసిన సందర్భంగా నెల్లూరు బార్ అసోసియేషన్‌కు జరిగిన ఎన్నికలలో గెలిచిన ఐక్య వేదిక అభ్యర్థులు సీనియర్ న్యాయవాదులు మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లు కుడుముల రవి కుమార్ భానురామన్‌ల ఆధ్వర్యంలో కలసి వారికి బార్ సమస్యలు పరిష్క రించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. హై కోర్టు జస్టిస్‌తోపాటు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సావధానంగా న్యాయవాదుల సమస్యలు విన్నారు. ఈ కార్య క్రమంలో, ఐక్యవేదిక సబ్యులు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జల్లి పద్మాకర్ పువ్వడిశంకర్, సాయి, కేవీఆర్ నాయుడు, సునీల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం న్యాయవాదులు జస్టిస్ శ్రీనివాస్ రెడ్డికి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# పారదర్శకంగా రేషనలైజేషన్ ఆప్షన్ ప్రక్రియ పూర్తి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ నిర్దేశాల మేరకు గ్రామ వార్డు సచివాలయ విభాగం చేపట్టిన రేషనలైజేషన్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తి చేసినట్లు నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ తెలియజేశారు. నెల్లూరు నగరపాలక సంస్థతో పాటు, వివిధ మున్సిపాలిటీలకు సంబంధించిన వార్డు సచివాలయ కార్యదర్శుల రేషనలైజేషన్ ప్రక్రియను కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్, సమావేశ మందిరం, కార్యాలయం ప్రాంగణం ప్రాంతాలలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ తో పాటుగా వివిధ మున్సిపాలిటీల కమిషనర్లు ప్రక్రియను పర్యవేక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ.. ఆప్షన్ ప్రక్రియను నేడు పూర్తి చేసామని, ఉద్యోగులకు వార్డుల కేటాయింపు ప్రక్రియను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం ప్రాంగణంలో ఉద్యోగులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించి రేషనలైజేషన్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకున్నట్లు కమిషనర్ తెలిపారు.

# కాకుపల్లిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ మండలం కాకుపల్లి గ్రామ పంచాయతీ నందు శుక్రవారం నెల్లూరు రూరల్ మండల ఎంపీడీఓ వి.శైలేంద్ర కుమార్ డోర్ టు డోర్ పర్యటనలో గార్బేజ్ కలెక్షన్ జరుగుతున్న తీరును, శానిటేషన్ కార్యక్రమాలను పరిశీలించడం జరిగింది. అనంతరం కాకుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ కె.సుభాషినితో డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ గురించి చర్చించడం జరిగింది. అలాగే పంచాయతీ కార్యదర్శికి, సచివాలయం సిబ్బందికి స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రా గురించి తగు సూచనలు జారీ చేశారు. అదేవిధంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు తెలియజేశారు. ప్లాస్టిక్ వాడడం వలన మన ఆరోగ్యంతో పాటు పర్యావరణం కూడా అత్యంత హానికరం అని తెలియజేసినారు. ప్లాస్టిక్ వినియోగం క్యాన్సర్ కారకం అని తెలియజేశారు. ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాన్ని వివరిస్తూ ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయంగా వస్తువులపై ప్రజలు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. గ్రామంలో ట్రాన్సిట్ వాక్ నిర్వహించి స్థానికంగా రోడ్డు మార్జిన్‌లో ఉన్న టిఫిన్ షాప్స్ వారికి, తోపుడు బండ్లు వారికి, కిరాణా షాప్స్ వారికి అవగాహన కల్పించి స్వర్ణాంధ్ర సాధించుటకు సహకరించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వార్డుకు 10లక్షల కేటాయించాం

- ప్రశాంతంగా జరిగిన నగర పంచాయతీ సమావేశాలు
- 10 అజెండాలు ఏకగ్రీవ ఆమోదం
- వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులకు ధన్యవాదాలు
- చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** వివిధ పాలనాపర అనుమతుల కోసం చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి అధ్యక్షతన జరిగిన బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ సాధారణ సమావేశాలు ప్రశాంతంగా జరిగాయి. పరిపాలన సంబంధిత 10 అజెండాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. బుచ్చి పట్టణంలోని ప్రతి వార్డులో 10 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశాలలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులతో పాటు నగర పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

# మా ఇంటికి స్మార్ట్ మీటర్లు వద్దు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై మోపుతున్న భారాన్ని ఆపాలంటూ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ కోరారు.బుచ్చిరెడ్డిపాలెం సిపిఎం పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైసిపి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోగా స్మార్ట్ మీటర్లు ఎక్కడైనా అమర్చితే పగలగొట్టడంటూ నారా లోకేష్ అన్నారు. అటువంటి నారా లోకేష్ కూటమి ప్రభుత్వం ప్రస్తుతం ప్రభుత్వ సంస్థలకు, వ్యాపారస్తులకు స్మార్ట్ మీటర్లు అమర్చినప్పుడు ఆయన నోరు మెదపకపోవడం బాధాకరమన్నారు. స్మార్ట్ మీటర్ల పేరుతో వినియోగదారులపై పగలు ఒక రేటు, రాత్రులు ఒక రేటు అధిక బిల్లులు పడేవిధంగా మీటర్లలోనే అమర్చారని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఇంటికి స్మార్ట్ మీటర్లు వద్దు అంటూ, కరెంటు బిల్లులు తగ్గించాలంటూ త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటికి తిరిగి ప్రచారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాదాల వెంకటేశ్వర్లు జిల్లా కార్యవర్గ సభ్యులు, జొన్నలగడ్డ వెంకమ రాజు, జిల్లా కమిటీ సభ్యులు, పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు, మండల కార్యదర్శి, గండవరపు శ్రీనివాసులు, సిఐటియు మండల కార్యదర్శి చల్ల కొలుసు మల్లికార్జున, సిపిఎం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# కన్యకాపరమేశ్వరి ఆలయంలో అద్భుత దృశ్యం

- పరంజ్యోతి రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారంటున్న భక్తులు.



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం రాత్రి అద్భుత ఘట్టం చోటుచేసుకుంది. ఆలయంలో ప్రతి శుక్రవారం రాత్రి అమ్మవారికి పల్లకి సేవ నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగా ఆర్యవైశ్య సోదరులు అమ్మవారికి పల్లకి సేవ నిర్వహిస్తున్న సమయంలో ఆలయంలోని అమ్మవారి విగ్రహం ఉదరం భాగంలో జ్యోతి ప్రజ్వలించింది. ఈ సంఘటన ఓ భక్తుడు సెల్ ఫోన్‌లో చిత్రీకరించిన వీడియోలో కనిపించింది. దీంతో అమ్మవారు జ్యోతి రూపంలో తమకు దర్శనమిచ్చి సాక్షాత్కరించిందని అమ్మవారి భక్తులు తన్మయం చెందుతున్నారు.

# ఏస్సీ యువతకు ఉచిత శిక్షణ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఎస్సీ కార్పొరేషన్ ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వరలో పట్టణంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కనస్ట్రక్షన్ (ఎన్ఏసీ) శిక్షణా కేంద్రంలో డిజిటల్ మార్కెటింగ్ అసిస్టెంట్ కోర్సులో ఉదయగిరి ప్రాంతంలోని ఎస్సీ యువతకుస్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి ఉచిత శిక్షణ కార్యక్రమం జరుగుతుం దని కేంద్ర నిర్వాహకులు ఎల్.ప్రకాష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈశిక్షణకు 10వ తరగతి చదివి 18నుండి 40సంవత్సరాల వయస్సు కలిగిన ఎస్సీ అభ్యర్థులు అర్హులన్నారు. శిక్షణ నాన్ రెసిడెన్సియల్ పద్ధతిలో జరుగుతుందన్నారు. శిక్షణా కాలంలో ఉచితభోజనం, స్టేషనరీ అందించడం. జరుగుతుందన్నారు. శిక్షణన అనంతరం సర్టిఫికేట్ జారీచేస్తామన్నారు. సంబంధిత రంగాల్లో ఉపాధి కల్పిస్తారన్నారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9177327797 సెల్ నెంబరును సంప్రదించాలన్నారు.

# పాఠశాల మార్పుపై తల్లిదండ్రుల ఆందోళన



**రాపూరు, మేజర్‌న్యూస్ :** మోడల్ స్కూల్ పేరుతో బండేపల్లి దళితవాడలో ఉన్న ప్రైమరీ పాఠశాల మార్పుపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. స్కూల్లో విద్యార్థుల టీసీలు తల్లిదండ్రులకు తెలియకుండానే వేరే స్కూల్‌కి బదిలీ చేసిన టీచర్ తీరుపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు టీచర్‌పై చర్యలు తీసుకోవాలని ఎంఈఓని కలిసి వినతిపత్రం సమర్పించారు. బండేపల్లి దళితవాడలో ఉన్న స్కూలు విద్యార్థులను సిద్దవరం స్కూల్‌కి బదిలీ చేసిన టీచర్ నిర్వాకంతో ఒకటిన్నర కిలోమీటర్ స్కూల్‌కి నేషనల్ హైవే దాటి పిల్లలు వెళ్లలేరని తల్లిదండ్రులు వాపోతున్నారు. వెంటనే అధికారులు స్పందించి బండేపల్లి లోనే స్కూల్ ఉండేటట్టుగా చేయాలంటూ స్కూల్ వద్ద ఆందోళన చేపట్టారు. అటు అధికారులు ఇటు స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్పందించి ఇక్కడే ఉండేటట్టు చేయాలనీ కోరుతున్నారు.

# సున్నం వారి చింతల్లో నాగరప్పమ్మ ఉత్సవాలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని సున్నం వారి చింతల గ్రామంలో శనివారం సాయంత్రం శ్రీ నాగారప్పమ్మ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అర్చకులు గణపతి పూజ, కలశ స్థాపన, పుణ్య వాచనం, నవగ్రహ మండపారాధన, అమ్మవారికి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు అలంకరణలు నిర్వహించారు. పూజల అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామోత్సవం నిర్వహించారు. ఆదివారం ఉదయం గ్రామ సమీపంలోని వనంలో పొంగల్లు పొంగించే కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్న నెల్లూరు పోలీసులు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజలకు భద్రత, భరోసా కల్పిస్తూ నేరపూరిత కార్యక్రమాలు జరగకుండా కట్టడి చేసేందుకే జిల్లాలో పక్కాగా విజబుల్ పోలీసింగ్ అమలు చేస్తున్నామని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ శనివారం తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజూ ముమ్మరంగా విజబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ పై జిల్లా పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచుతున్నారని అన్నారు. రాత్రి పూట ప్రజల భద్రత, రక్షణకు జిల్లా వ్యాప్తంగా, శివారు ప్రాంతాల్లోనూ ముమ్మరంగా పెట్రోలింగ్, విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, రాత్రి పూట అక్రమ రవాణా అరికట్టుట కొరకు వాహనాలు తనిఖీ ముమ్మరం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అనుమానిత వ్యక్తులను ప్రశ్నించి వారి యొక్క వేలిముద్రలు సేకరించాలని, గస్తీ సమయంలో తాళాలు వేసిన ఇళ్ళు, రైల్వే స్టేషన్, బస్టాండ్‌లు, ఆలయాలు, బ్యాంక్లు, ఏటీఎంలు, అన్ని ముఖ్యమైన కూడళ్ళలో, నిర్మానుష్యమైన ప్రదేశాలు, గత నేర చరిత్ర గలిగిన పాత నేరస్తులు, రౌడీలు, సస్పెక్ట్‌లపై నిఘా ఉంచాలని తెలిపారు. అదే విధంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరికైనా అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే డయల్ 112, ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కి తెలపాలని ఆయన జిల్లా ప్రజలను కోరారు.

# నేతాజీ డిగ్రీ కళాశాలలో 30న జాబ్ మేళా



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నిరుద్యోగ యువతీ యువకులకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సువర్ణ అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఈనెల 30వ తేదీ సోమవారం ఉదయం 9గంటల నుండి వింజమూరు నందు బొమ్మరాజు చెరువు సమీపంలో ఉన్న ఎమ్మెల్యే కార్యాలయంలో జరగాల్సిన ఇంటర్వ్యూలను, స్వల్ప మార్పులతో బొమ్మరాజు చెరువులోని పార్టీ కార్యాలయంలో ఉన్నా వేదికను మార్చి వింజమూరు పట్టణంలోని శ్రీ నేతాజీ డిగ్రీ కళాశాల ప్రాంగణానికి మార్పు చేశారు. ఈ విషయాన్ని రిజిస్ట్రేషన్ చేసుకున్న యువతి యువకులు గమనించాలని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పలు కంపెనీల వారి మేనేజర్లతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. ఆసక్తి కలిగిన యువకులు https://naipunyam.ap.gov.in/ user registration వెబ్‌సైట్ నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ చక్కని సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా నియోజకవర్గంలోని కూటమి నేతలు యువతి యువకులకు అవగాహన కల్పించి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పిలుపునిచ్చారు. పదో తరగతి పైబడి చదివిన వారందరికీ ఉద్యోగ అవకాశాలు కలవు. వయసు 18 నుండి 39 సంవత్సరాల కలిగిన వారందరికీ చక్కని అవకాశం.. కనుక ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలియజేశారు.

# కష్టాలలో ఉన్న ప్రతి ఒక్కరి కన్నీళ్లు తుడుస్తున్న జనసేన నేత : గాంధీ



**సీతారాంపురం, మేజర్‌న్యూస్ :** మండలంలో ఎవరి కష్టం వచ్చినా, నేనున్నాను అంటూ వారి కన్నీళ్లను తుడుస్తూ వారికి ఆర్థిక సాయం చేస్తున్న నేత, ఎవరైనా ఉన్నారంటే అది మండల జనసేన నాయకులు భోగినేని కాశీ రత్తయ్య (గాంధీ) అని, మండల ప్రజలు అంటున్నారు. మండలంలో వివాహ శుభకార్యాలు చేసుకున్న వారికి, పదివేల రూపాయలు ఆర్థిక సహాయం. పూరి గుడిసెలు దగ్ధమైన వారికి ఆర్థిక సహాయం. పేద రోగులకు ఆర్థిక సహాయం. చనిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం చేస్తూ, మండలంలో కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి పెద్ద కొడుకులా నేనున్నాను అంటూ వారి గడప తొక్కుతూ, వారికి నేనున్నాను అనే భరోసాను కాశి రత్తయ్య ఇస్తున్నారు. ఈ రోజుల్లో ఎన్నికల ముగిసిన తర్వాత పేద ప్రజలను గాలికి వదిలేస్తున్న సందర్భాలలో, ఎన్నికల ముగిసిన నాటి నుంచి, మండల ప్రజల పక్షాన ఉన్న మనసున్న నాయకుడిగా కాశిరత్తయ్య పేరు తెచ్చుకున్నారు. అన్ని కులాలు, అన్ని వర్గాల వారి సమస్యలు తెలుసుకుంటూ నియోజకవర్గ జనసేన నాయకులకు సమస్యలను వివరిస్తూ, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ద్వారా సమస్యలు పరిష్కరిస్తూ, బీజేపీ పెద్దలను కలుస్తూ ఆయన ముందు సాగుతున్నారు. నెమళ్లదిన్నె గ్రామానికి చెందిన సవరం లక్ష్మయ్య ఇటీవల మరణించడంతో, వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం, రెండు నెలల నిత్యవసర సరుకులు, అందజేసి కుటుంబ సభ్యులను ఓదార్చి అధైర్యపడవద్దు మీ వెంట జనసేన పార్టీ ఎప్పుడు ఉంటుందని అభయాన్ని కలిగించారు. ఈ సందర్భంగా కాశీరత్తయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ఆదర్శంగా తీసుకొని నియోజకవర్గ నాయకులు భోగినేని కాశీ రావు ఆదేశానుసారం, జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మండలంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నావని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకులు కొత్త జగదీష్, నీలి రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ.. నెల్లూరు డివిజన్ అధీనంలో ఉన్న 33/11 కె.వి. మహాత్మ గాంధీ సబ్ స్టేషన్ పరిధిలో లైన్ మరమ్మత్తుల పనులు జరుగుతున్నందున డికెడబ్ల్యూ కాలేజీ, నీలగిరి సంగం, బట్వాడి పాలెం సర్కిల్, ప్రశాంతి నగర్, రూరల్ ఎంఆర్వో ఆఫీస్, జెడ్పి ఆఫీస్, అంబేద్కర్ నగర్, కెవిఆర్ పెట్రోల్ బంక్, బ్రహ్మానంద పురం, బారా షాహిద్ దర్గా, కలెక్టర్ బంగ్లా, మున్సిపాలిటీ ఆఫీస్, బషీర్ నగర్, జేవీఆర్ కాలనీ, లేక్ వ్యూ కాలనీ, సుజాతమ్మ కాలనీ, లక్ష్మీ నరసింహపురం పరిసర ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎం.శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు.

# నేడు యధావిధిగా విద్యుత్ బిల్లుల స్వీకారణ

**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** ఈ నెల 29న ఆదివారం సెలవు దినమైనప్పటికీ ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ.. నెల్లూరు సర్కిల్ పరిధిలోని విద్యుత్ బిల్లు వసూలు కేంద్రాలాన్నీ యధావిధిగా పనిచేస్తాయని.. ఈ సదావకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఈ విజయన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



▸ 500 మంది విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ ▸ ఉపాధ్యాయులకు సన్మానం

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** 51 ఏళ్ళ తరువాత పూర్వ విద్యార్థులు కలిసిన అపూర్వ సమ్మేళనం మండలంలోని మహమ్మదాపురం డీఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం చోటు చేసుకుంది. ఈ పాఠశాలలో 1969-74 బ్యాచ్‌కు చెందిన 40 మంది పూర్వ విద్యార్థులందరూ కలిసి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 66 ఏళ్ళ వయస్సులో 51 సంవత్సరాల క్రితం తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. మహమ్మదాపురం గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి బత్తిన ఉమాపతి రెడ్డి, ఆమంచర్ల గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ.. ఈ పాఠశాలలో 10వ తరగతి వరకు క్రమశిక్షణతో విద్యనభ్యసించి తాము వివిధ రంగాలలో స్థిరపడ్డామని వివరించారు. తామంతా ఒకచోటుకు చేరి ఒకరినొకరు కలుసుకోవడంతోపాటు తమ ఉన్నతికి తోడ్పడిన పాఠశాలకు ఏదో ఒక సాయం చేయాలని తలంపుతో ఇక్కడికి చేరామన్నారు. ఇందులో భాగంగా రూ. 2.5 లక్షలతో పాఠశాల పై ఫ్లోర్ లో పిల్లలు పడకుండా సేఫ్టీగా గ్రిల్స్, డైనింగ్ హాల్‌లో ఫ్యాన్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అలాగే ప్రస్తుతం 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న 500 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి కిట్లు అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఇది తమకు చాలా ఆనందదాయకమైన రోజని పూర్వవిద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అడపాల సుధాకర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని ఎంపీడీఓ అప్పాజీ, ఎంఈఓ తోట, శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో సీఆర్ ఎంటీలు, సచివాలయ వెల్ఫేర్అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఎన్రోల్మెంట్ డ్రైవ్‌లో భాగంగా గ్రామాల్లో బడిఈడు కలిగిన చిన్నారులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేయాలన్నారు. మండలంలోని తొమ్మిది ఉన్నత పాఠశాలల్లో 1 తరగతి విద్యార్థుల నమోదు జరగాల్సి వుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 6వ తరగతిలో కొత్తగా 281 మంది విద్యార్థులు చేరడం సంతోషకరమన్నారు. సిబ్బంది ప్రతి ఇంటికి తిరిగి బడి వయస్సుకలిగిన వారిని గుర్తించి పాఠశాల్లో నమోదు చేయాలన్నారు. పాఠశాల ఆవాస ప్రాతాల పరిధిలోబడి ఈడు కలిగిన, డ్రాపుఅవుట్ చిన్నారులు ఉండకుండా చూసుకోవాలన్నారు. సిబ్బంది బాధ్యతగా పనిచేయాలన్నారు.

# అనుమతుల మేరకే లేఅవుట్ల నిర్మాణాలను చేపట్టండి

## కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో అనుమతుల మేరకే లే ఔట్‌ల నిర్మాణాలను చేపట్టాలని, నూతన భవన నిర్మాణాలకు పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు తప్పనిసరి అని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 17వ డివిజన్ గుండ్లపాలెం ప్రాంతంలోని లేఅవుట్‌ను కమిషనర్ శనివారం సందర్శించారు. లేఔట్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేసి, లేఔట్‌కు సంబంధించిన అన్ని అనుమతుల పత్రాలను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. సచివాలయాల పరిధిలోని అన్ని నిర్మాణాలు అనుమతుల మేరకే నిర్మించుకునేలా పర్యవేక్షించాలని వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులను ఆదేశించారు. అనధికార కట్టడాలు, అనుమతులు అతిక్రమించిన భవనాలకు నోటీసులు జారీ చేసి ఛార్జ్ షీటులు దాఖలు చేయాలని సూచించారు. రోడ్లను ఆక్రమిస్తూ చేపడుతున్న నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించుకునేలా యజమానులను హెచ్చరించాలని కమిషనర్ ఆదేశించారు. స్థానిక అపోలో హాస్పిటల్ రోడ్డు సమీపంలో పీపుల్స్ పార్కును కమిషనర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ హిమబిందు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వీఆర్ పాఠశాల వ్యవస్థీకృత విధానంపై అవగాహన సదస్సు



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** వీఆర్ మున్సిపల్ పాఠశాల వ్యవస్థీకృత విధానంపై ఉపాధ్యాయులు, ప్రైమరీ, సెకండరీ తరగతుల విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకమైన సదస్సును నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ నిర్వహించారు. స్థానిక వీఆర్ మున్సిపల్ పాఠశాల ప్రాంగణంలో శనివారం జరిగిన ఈ అవగాహన సదస్సులో కమిషనర్ మాట్లాడుతూ.. పాఠశాల వ్యవస్థ విధి విధానాలు, నిర్వహణ తీరు, ప్రైమరీ తరగతి నుంచి విద్యార్థులకు అందజేయనున్న నాణ్యమైన విద్యా ప్రమాణాలు, తరగతి గదిలో అందించే ఉత్తమమైన శిక్షణ, విద్యార్థులకు వివిధ అంశాలపై ఉపాధ్యాయుల ద్వారా ఇవ్వనున్న తర్ఫీదు, ఆటపాటల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యానికై అందించే శిక్షణ, మైదానంలో గడపవలసిన క్రీడా సమయం, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించామని తెలిపారు. అదేవిధంగా ప్రాంగణంలోని ఇతర ఖాళీగా ఉన్న తరగతి గదులను కూడా రీ మోడలింగ్ చేసి, పాఠశాలకు అనుసంధానించేలా ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపన : ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పాతవెల్లంటి గ్రామంలో 3కోట్ల 11లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్‌ను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. శంకుస్థాపన చేసిన 60 రోజుల్లో పూర్తి చేసి, గొల్లకందుకూరు, సజ్జాపురం, కందమూరు, కొత్తవెల్లంటి, పాతవెల్లంటి గ్రామ ప్రజలకు అంతరాయం లేని నాణ్యమైన కరెంటు 5గ్రామాల ప్రజలకు అందజేస్తామని తెలియజేశారు. అలాగే నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి ఏ పని అడిగిన వెంటనే అనుమతులు ఇస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజలపక్షాన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి అందరూ కలసి రావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పట్ల విశ్వాసం నాకు, నా తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డికి ఎప్పుడూ ఉంటుంది తెలియజేశారు. అలాగే ఎన్నికలు ఉన్నా, లేకున్నా నిరంతరం ప్రజలమధ్యనే నేను, నా తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సామినేనిని కలిసిన వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, జనసేన పార్టీ నేత సామినేని ఉదయభానును వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. మంత్రి నారాయణ నేతృత్వంలో నెల్లూరు నగర నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సామినేనికి వేమిరెడ్డి వివరించారు.


సూర్య



విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, అనంతసాగరం, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం

మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583


## పాండవుల అక్షరాభ్యాసం, విలువిద్య



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలోని శ్రీ కృష్ణ ధర్మరాజస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం చప్పర ఉత్సవం ఘనంగా నిర్వించారు. ఉభయకర్తలుగా గాలి సుబ్బారావు అండ్ సన్స్ వ్యవహరించారు. రాత్రి పాండవుల అక్షరాభ్యాసం, విలువిద్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వహణాధికారి జానకమ్మ ఆధ్వర్యంలో ఉభయకర్తలు, ఆలయ అర్చకులు, పాలకమండలి సభ్యులు వారి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను తిలకించడానికి భక్తులు విశేషంగా తరలివచ్చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

## పని భారం తగ్గించండి మహాప్రభో..

- పంచాయతీ కార్యదర్శుల వేడుకోలు
- ఎంపీడీఓకి వినతిపత్రం సమర్పించిన కార్యదర్శులు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** పనిభారం తగ్గించాలని రాపూరు మండలంలోని పంచాయితీ కార్యదర్శులు ఎంపిడిఓ భవానీకి శనివారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. తమకు ఉదయం 7 గంటలకు ఫొటోలు అప్లోడ్ చేయమనడం, వృద్ధులు చిన్న పిల్లలు ఉన్న కార్యదర్శులకు ఇది ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు అర్జీలు ఇవ్వబోతున్నామని తెలిపారు. సమస్య పరిష్కరించకపోతే సామూహిక విధుల బహిష్కరణ చేయడానికి ముందుకెళుతున్నామన్నారు. ఐవీ ఆర్ఎస్ కాల్స్, డీడీఓ లాంటి పదవులిచ్చి అన్ని సర్వేలకి తమనే బాధ్యులను చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఏ శాఖకి లేని విధంగా పంచాయితీ రాజ్ శాఖకి సర్వే ఇబ్బందులు తొలగించాలని కోరారు.